# నవభూమి హైదరాబాద్

21 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:12

www.epaper.navabhoomi.in




# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ

- హైడ్రాకు కేబినెట్‌లో విస్తృత అధికారాలు కల్పిస్తూ నిర్ణయం
- అన్ని శాఖల మాదిరిగానే హైడ్రా పని చేయనుంది
- అన్ని అధికారాలు ఇక హైడ్రాకు ఉంటాయన్న సీఎం
- కేబినెట్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం

**హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం(సెప్టెంబర్20) సెక్రటేరియట్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయించింది. హైడ్రాకు విస్తృత అధికారాలు ఇస్తూ చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్‌పై కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. హైదరాబాద్ నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదని, హైడ్రా వాటిని నేలమట్టం చేస్తుందని ఇటీవల ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హైడ్రాకు కేబినెట్‌లో విస్తృత అధికారాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం తెలంగాణలో హైడ్రా కొద్ది కాలంగా హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ వస్తోంది హైడ్రా. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు చేసి నిర్మించిన భవనాలు అన్నింటినీ కూల్చివేస్తోంది. ఈ క్రమంలో హైడ్రాపై కొంత మేర విమర్శలు వచ్చాయి. బుల్డోజర్లు వినియోగించి.. నోటీసులు ఇవ్వకుండా, అధికారాలు లేకున్నా ఈ కూల్చివేతలు సాగిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోన్న హైడ్రాకు.. విస్తృత అధికారులు ఇచ్చింది. దాంతో.. అన్ని శాఖల మాదిరిగానే హైడ్రా పని చేయనుంది. అన్ని అధికారాలు ఇక హైడ్రాకు ఉంటాయని చెప్పారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వడ్లపై 500 రూపాయల బోనస్ ఇచ్చే అంశంపై కూడా కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో చర్చించారు. దీనిపై కూడా సానుకూల నిర్ణయం తీసుకుంది రాష్ట్ర మంత్రి వర్గం. ఈ ఏడాది నుంచే రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించినట్టుగా.. మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. కోటీ మహిళా విశ్వవిద్యాలయం పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీగా, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్పీఎల్‌కు కూడా వర్తింపు. మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం. ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు. కోస్గిలో ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు. ఎస్‌-ఎల్‌బీసీ టన్నెల్ పనులకు రూ.4,637 కోట్లు మంజూరు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఏజెన్సీకి ఆదేశం. ఈ ఖరీఫ్ నుంచి ఎంఎస్‌పీకి అదనంగా రూ.500 చెల్లించి సన్నాలు కొనుగోలు చేయాలని నిర్ణయం. ఈ ఖరీఫ్‌లో 1.43లక్షల టన్నుల పంట వస్తుందని అంచనా. అక్టోబరు నుంచి కొత్తగా తెల్ల రేషన్ కార్డుల జారీ. జనవరి నుంచి అన్ని రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## కాళేశ్వరం ఖర్చే రూ.93వేల కోట్లు.. రూ. లక్ష కోట్ల

# అవినీతి ఎలా జరిగింది.?

- మల్లన్న సాగర్‌ను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు
- సర్కార్ తీరుపై బీఆర్ఎస్ నేత హరీశ్ ఫైర్
- కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి ఉంటే మల్లన్నసాగర్ కాల్వలను పూర్తి చేయాలి



**హైదరాబాద్‌-నవభూమిబ్యూరో**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐఎస్)పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మల్లన్న సాగర్ రిజర్వాయర్, ఇతర జలాశయాలు నిరూపిస్తున్నాయని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు . "కేఎల్ఐఎస్ విఫలమైతే నీటిపారుదల శాఖ 21 టీఎంసీల నీటిని మల్లన్న సాగర్ లోకి ఎలా పంపుతుంది? అని హరీశ్ రావు ప్రశ్నించారు. శుక్రవారం మల్లన్న సాగర్‌ను సందర్శించేందుకు ఎమ్మెల్సీలు పి వెంకట్రామిరెడ్డి, డాక్టర్ వి యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితర నేతలు మల్లన్న సాగర్‌ను సందర్శించారు. మల్లన్న సాగర్‌లో నిజానిజాలు చూడాలని కాంగ్రెస్ నేతలకు హితవు పలికిన ఆయన.. నాలుగు జిల్లాల రైతులకు మేలు చేసే ప్రాజెక్టు కింద 90 శాతం కాల్వలను కూడా పూర్తి చేశామన్నారు. రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎడమ కాల్వలను పూర్తి చేయాలని రావుల కోరారు. మల్లన్న సాగర్ ఆయకట్టు కింద పండే ప్రతి గింజకు మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేరు వస్తుందని, అందుకే సిద్దిపేటకు గోదావరి నీళ్లను సాకారం చేశారన్నారు. మిడ్‌మానిరు నుంచి గొలుసుకట్టు రిజర్వాయర్లకు నీటిపారుదల శాఖ నీటిని ఎత్తిపోయడంతో అన్నపూర్ణ రిజర్వాయర్, రణగణనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కూడా నీటితో నిండిపోతున్నాయని రావు తెలిపారు.

నీటి పంపింగ్ ఇంకా కొనసాగుతోంది. కేఎల్ఐఎస్ నీట మునిగిందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేసి ఊదుచుకున్నారని అన్నారు. కెఎల్ఐఎస్, చంద్రశేఖర్ రావు, బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలన్నింటికి నిండుగా రిజర్వాయర్లు చెక్‌మేట్ అవుతాయని రావు చెప్పారు. కాలువల్లో ప్రవహించే గోదావరి నీరు ప్రతి మూలకు సత్యాన్ని చేరవేస్తుందని హరీశ్‌రావు అన్నారు. చంద్రశేఖర్‌రావు కృషికి తగిన ఫలాలు రైతులకు అందుతున్నందున ఆయన పేరు రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. 93 వేల కోట్లు ఖర్చు చేశామని పదే పదే స్పష్టం చేసినా కేఎల్ఐఎస్‌పై బీఆర్ఎస్ పార్టీ లక్ష కోట్లు కొల్లగొట్టిందని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు.

నదీ ప్రవాహపు నీటిని సాగునీటి పొలాలకు మళ్లించగా, కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు రాజకీయాలకు పాల్పడి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని మాజీ మంత్రి అన్నారు. మూసీకి, హైదరాబాద్‌కు గోదావరి నీటిని తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. రేవంత్ ప్రతిపాదిస్తున్న పనులన్నింటికీ మల్లన్న సాగర్ మూలన పడుతుందన్నారు. జలాశయాలన్నీ నీటితో కళకళలాడుతున్నా రిజర్వాయర్లలోని చేప పిల్లలను చెరువుల్లోకి విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. ముదిరాజ్ వర్గాలకు మేలు చేసేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆగస్టు నెలలో జలవనరుల్లో చేప పిల్లలను విడుదల చేసిందని రావు గుర్తు చేశారు.




ఫెమినా మిస్ ఇండియా (తెలంగాణ) ప్రకృతి కంభం, భవ్యరెడ్డి (ఆంధ్రప్రదేశ్) శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ (ఎన్ఐఎఫ్‌డీ)లో సందడి చేశారు.

## గాజులరామారం సెక్షన్ ఆఫీసర్‌పై దాడి?



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:** కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నీ మొదటి అంతస్తులో ఉండే గాజులరామారం పట్టణ ప్రణాళిక లో ఓ సెక్షన్ ఆఫీసర్ పై దాడి జరిగిన సంఘటన కొన్ని ఓ ప్రతికలో చెక్కుర్లు కొడుతుంది. దీని సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## రు.2లక్షలకు వినాయకుడి లడ్డు దక్కించుకున్న దుమ్ము గాని సంజవ్ రెడ్డి



**నవభూమి/కుత్బుల్లాపూర్-** బౌరంపేట్ నవభారత యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పబడిన వినాయకుడి లడ్డూ దమ్మగారి సంజీవరెడ్డి రెండు లక్షలకు లడ్డూవేలంలోదక్కించుకున్నారు.

## గణనాథుని లడ్డువేలాన్ని దక్కించుకున్న పడమటి మాధవి సుధాకర్ రెడ్డి



**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** త్రిశూల్ యూత్ అసోసియేషన్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు పాట120500/ అక్షరాల ఒక లక్ష ఇరవై వేల ఐదు వందల రూపాయలు పడమటి మాధవి సుధాకర్ రెడ్డి కైవసం చేసుకోవడం జరిగినది నవరాత్రులు వేదమంత్రాలతో పూజలు అందుకున్న గణనాథుని లడ్డు కైవసం చేసుకున్న వారికి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు అందించాలని నిర్వాహ కమిటీ కొనియాడారు గణపతి లడ్డును కైవసం చేసుకున్నందుకు మాకు ఎంతో సంతృప్తికరంగా ఉందని తెలియజేశారు కుటుంబ సభ్యులు రిత్విక్ రెడ్డి రక్షిత్ రెడ్డి కళమ్మ చంద్రారెడ్డి ల తో మా స్వగృహానికి తీసుకొని వెళ్ళాము అని తెలియజేశారు స్థానిక కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్య విజేందర్ రెడ్డి పండుగల జయశ్రీ రాజు కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి పశువుల రాజేందర్ హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# సభ్యత్వ నమోదు ఒక యజ్ఞంలా నిర్వహించాలి

■ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 20:** సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళుతూ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ అన్ని డివిజన్లలో బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు చేపడుతూ రెండు లక్షల మంది సభ్యులను నమోదు చేయించాలని సూచించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా ప్రజలతో సత్సంబంధాలు మరింత పెరుగుతాయని తెలిపారు. నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు. ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయించాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంఛార్జి తోపుగొండ మహిపాల్ రెడ్డి, మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, బిజెపి నాయకులు అరవింద్, రవి నాయక్, ప్రసాద్ రెడ్డి, సరోజ, ఆత్మరామ్, భాస్కర్ రెడ్డి, భన్సిలాల్, ప్రసాద్, అజయ్, చందు, మల్లేష్, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

■ ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబకు శేరిలింగంపల్లి బాధ్యతలు?





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 20:** సిరిసిల్ల శాసన సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ నాయకులు శుక్రవారం కలిశారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబ నంది నగర్ లోని ఆయన నివాసంలో కలిశారు. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, పార్టీ బాధ్యతల గురించి చర్చించినట్లు తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మొదటి నుండీ తెలంగాణ రాష్ట్ర సమితిలోనే కొనసాగుతూ అటు ఉద్యమకారులు ఇటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు కలిగిన సాయిబాబాకు పార్టీ బాధ్యతలు అప్పగించే విషయమై సమాలోచనలు చేస్తున్నట్టు తెలిసింది. గచ్చిబౌలి కార్పొరేటర్ గా పనిచేసిన అనుభవం, వివాదరహితుడిగా పేరు గడించడం, కేటీఆర్ తో అనుబంధం కలిగి ఉండడం, సీనియర్ నాయకుడు కావడం వల్ల కొమిరిశెట్టి సాయిబాబను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జిగా నియమించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# గంగారం చెరువును పరిశీలించిన హైడ్రా

■ చెరువు కబ్జాల వివరాలను సేకరించిన అధికారులు

■ ఆక్రమణలను చూపించిన "జనం కోసం" భాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 20:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల గంగారం పెద్ద చెరువును హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు శుక్రవారం చెరువును పరిశీలించారు.

అపర్ణ లేక్ బ్రీజ్ పేరుతో గంగారం పెద్ద చెరువును, అపర్ణ సైబర్ లైఫ్ పేరుతో నల్లగండ్ల పెద్ద చెరువును కబ్జా చేశారని 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇటీవల హైడ్రా కమీషనర్ ఎవి రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా అధికారులు శుక్రవారం చెరువు చుట్టూ తిరిగి చూశారు. 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి, గూడూరి త్రినాథ్ లు చెరువు ఆక్రమణలను హైడ్రా అధికారులకు చూపించి వివరాలు అందజేశారు.





# 28న జాతీయ లోక్ అదాలత్


**- కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**- మండల్ లీగల్ సర్వీసెస్ చైర్మన్ తిరుపతి**

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 20:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు కూకట్ పల్లి కోర్టు కాంప్లెక్సులో ఈనెల 28వ తేదీన "జాతీయ లోక్ అదాలత్" నిర్వహిస్తున్నట్టు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, మూడవ అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి తెలిపారు. కూకట్ పల్లి కోర్టు కాంప్లెక్సులో లోక్ అదాలత్ నిర్వహణకై 12 బెంచీలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. కోర్టు పెండింగులో ఉన్న అన్ని సివిల్ కేసులు, భార్యా భర్తల తగాదాలు, 498ఎ, డివిసి, మనీ రికవరీ, చెక్ బౌన్స్ కేసులతో పాటు రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు ఈ నేషనల్ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ సంస్థ న్యాయ అధికారి, మూడవ అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి సూచించారు.

# భావ తరంగాలు పుస్తకం ఆవిష్కరణ

**ఆవిష్కరించిన సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**




**మేడిపల్లి, నవభూమి, సెప్టెంబర్ 20-** బోడుప్పల్ వాస్తవ్యులు రచయిత మధు మోహన్ ఉదయగిరి రచించిన బావ తరంగాల పుస్తకావిష్కరణ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిని గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరై బావ తరంగాలు పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జీవిత అనుభవాలను గుర్తు చేసుకుంటూ గుడిపాటి వెంకటాచలం, సిరివెన్నెల, వేటూరి వంటి వారు రాసిన కవిత్వాలు కథలు సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని తెలిపారు. ఈ పుస్తకం ధారావాహికంగా ఉండాలని ఆశించారు. రచయిత మధు మోహన్ ఉదయగిరి సమాజానికి ఉపయోగపడే మరిన్ని కవితలు, పాటలు రాయాలని ఆకాంక్షించారు. పుస్తక రచయిత మాట్లాడుతూ సమాజంలో ఉన్న రుగ్మతులు అసమానతలు, వాస్తవిక జీవిత అనుభవాలు, ఉద్యమాలలో జరిగిన సంఘటనలు పుస్తకంలో పొందుపరిచానని తెలిపారు. సహాకరించిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు

# ఈద్ మిలాద్ ఉన్నా నబీ ఎస్ పండుగ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో ఈద్ మిలాద్ ఉన్నా నబీ ఎస్ పండుగ సందర్భంగా అంబేద్కర్ నగర్ మస్జిద్ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మస్జీద్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు రాధా కృష్ణ, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీజ్, సయ్యద్ అన్వర్, షేక్ ఖయూం పాషా, జేసీ పాల్, మసీద్ సద్దార్ మహ్మద్ సలీమ్ సబ్, మగ్దూమ్ సబ్, సమద్, ఘనీ పాషా, ఇర్ఫాన్, మహబూబ్ , తదితరులు పాల్గొన్నారు.



## పుష్ప సినిమా తరహాలో కారులో

# దంపతులుగా నటిస్తూ గంజాయి సరఫరా

- సరఫరా చేస్తున్న ఇద్దరు అరెస్టు:ముగ్గురు పరార్
- రు.32 లక్షల విలువ చేసే,83 కిలోలు గంజాయి స్వాధీనం. హుండా సిటి కారు- రెండు ఫోన్లు స్వాధీనం






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20:(నవభూమి ప్రతినిధి)** భార్యాభర్తలు గా నటిస్తూ కారులో ప్రత్యేకంగా నిర్మించిన అరలలో గంజాయిని తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో దుండిగల్ పోలీసులు రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా వల పన్ని ముఠా ను అరెస్టు చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి కొటి రెడ్డి గంజాయి ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు ఓటర్ రింగరోడ్డు మీదుగా గంజాయి తరలిస్తున్న ఈ ముఠా సభ్యులు 5 గురు సభ్యుల ముఠా ఒరిస్సా నుండి హైదారాబాద్ మీదుగా డిల్లీకి హెూండా సిటీ కార్‌లో తరలిస్తున్నట్లు గా గుర్తించారు. పోలీసులు ఇద్దరిని అదుపు లో తీసుకొని వారి దగ్గర నుండి 83 కేజీల ఎండు గంజాని స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా నిందితులు ఒరిస్సాకు చెందిన లక్ష్మి(30) సునీందర్ కుమార్ సింగ్ (25) భార్యభర్తల ముసుగులో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నట్లుగా ,మరో ముగ్గురు అమిత్ అగర్వాల్, రాజు, శివలు వీరికి సహకరిస్తున్నట్లుగా గుర్తించారు .పరారీలో ఉన్న ఆ ముగ్గురి ఆచూకికై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు, 83 కేజీల ఎండు గంజాయి, హెూండా సిటీ కారు ,రెండు ఫోన్ల లను ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 32 లక్షల వరకు ఉండవచ్చని అంచనా. ఇద్దరిని రిమాండుకు తరలిస్తున్నామని మేడ్చల్ డిసిపి కోటి రెడ్డి తెలిపారు

# కమిషన్ కొట్టు.. నిర్మాణం అనుమతులు పట్టు

- అధికారాన్ని అంగట్లో పెట్టిన కాప్రా సర్కిల్ ఏసిపి..?
- కాప్రా సర్కిల్‌లో టీఎస్ బి పాస్ చట్టాలు ఉన్న లేనట్లేనా..!?
- కాప్రా సర్కిల్ ఏసిపి.. టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ఇస్తే.. చట్టాలతో సంబంధం లేకుండా నిర్మాణం.. !?
- కాప్రా సర్కిల్ పరిధిలో ఏసిపిదే రాజ్యం.
- జిఆర్‌రెడ్డి నగర్ సాక్షిగా ఐదు అంతస్తులతో అక్రమ నిర్మాణం?
- జిఆర్ రెడ్డి నగర్‌లోని సర్వేనెంబర్ 46, ప్లాట్ 111లో ఐదు అంతస్తులతో అక్రమ నిర్మాణం?








**కాప్రా,సెప్టెంబర్20, (నవభూమి న్యూస్):** దోచుకున్న వాడికి దోచుకున్నంత మహదేవా... అన్నట్టుగా మారింది ఎల్బీనగర్ జోనల్ పరిధిలోకి వచ్చే కాప్రా సర్కిల్ బల్దియా అధికారుల తీరు.. జిహెచ్ఎంసి పరిధిలోని కాప్రా సర్కిల్ లో బహుళ అంతస్తుల నిర్మాణం బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు విధులకు ఉదాహరణగా నిలిచింది.

కాప్రా సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అడ్డంగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం. ఇందుకు నిదర్శనమే కాప్రా సర్కిల్ పరిధిలోని జి ఆర్ రెడ్డి నగర్ లో సర్వే నంబర్ 46,ప్లాట్ నెంబర్ 111 లో చేపడుతున్న నిర్మాణం విస్తీరణ సుమారు 199.97 గజాలలో అనుమతులు తీసుకొని ఒక భావన నిర్మాణం చేపడుతున్న తీరు ను చూస్తే అవురా అనిపిస్తున్నది..? ఈ బిల్డింగ్ నిర్మాణానికి తీసుకున్న అనుమతులు జి ప్లస్ టు పర్మిషన్ తీసుకొని ఏకంగా ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు దాసోహం అయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఇదిలాగే ఉండగా కాప్రా సర్కిల్ పరిధిలో ఇల్లు కట్టాలి అంటే టిఎస్ బి పాస్ అవసరమే లేదా...? ఉన్నది కానీ.. స్థానికంగా ఉన్న అధికారులని మేనేజ్ చేసుకుంటే సరిపోతుంది అని స్థానిక బిల్డర్లు అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఉన్నపలంగా కాప్రా డివిజన్ జిహెచ్ఎంసి పరిధిలో బల్దియా బాస్ అమ్రపాలి విచారణ మొదలు పెడితే 70 శాతం నిర్మాణాలకు అనుమతులు ఉండవు. అంటూ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ధనార్జన కోసం చట్టాలను సైతం తుంగలో తొక్కేసి అందిన కాడికి దండు కుంటూ ధనర్జనే ధ్యేయంగా తమ విధులను నిర్వహిస్తు న్న టౌన్ ప్లానింగ్ అధికారులు.



ఇప్పటికైనా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్పందించి తమ పరిధిలోని కాప్రా డివిజన్ జీ.ఆర్.రెడ్డి నగర్ లో అక్రమంగా ఐదు అంతస్థులే దీనికి సాక్ష్యం. ఈ అక్రమ నిర్మాణాలపై తక్షణమే విచారణ చేపట్టి అక్రమదారులకు బుద్ధి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రూ.39 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



**నాగారం, సెప్టెంబర్ 20, (నవభూమి న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్ లో రూ.39 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో నిర్మాణం చేపట్టనున్న సి సి రోడ్, డ్రైనేజ్ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, స్థానిక కౌన్సిలర్ శ్రీమతి గూడూరు సరిత ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్లు, కో -ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** ప్రేమ విఫలమైందని ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బాగ్ అమీర్ కు చెందిన సాయి గణేష్ (24) అరుణ్ తో కలిసి ఉప్పల్లోని సీసీ కెమెరా ఆఫీసులో పనిచేస్తున్నాడు. అయితే గత కొంతకాలంగా ఓ అమ్మాయి ప్రేమ లో పడ్డాడు. కాగా ప్రేమ విఫలం కావడంతో మాన స్థాపానికి గురై గురువారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న కూకట్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# గణనాథుడిని దర్శించుకున్న బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఎల్లమ్మ బండ లోని దుర్గామాత అమ్మవారి ఆలయంలో మహాత్మా గాంధీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బాబు గౌడ్, అనిల్ రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొన్న వినాయక మండపాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ వికాస సమితి, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, గిరిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మబండ గ్రామ ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఏఎస్ రావు 110వ జయంతి వేడుకలు

- దేశరక్షణ కోసం చేసిన పరిశోధనలు చిరస్మరణీయం
- శాస్త్రవేత్తల మనోభావాలు
- ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ పులుసు భాస్కర్ రావు





**కాప్రా, సెప్టెంబర్ 20,(నవభూమి న్యూస్):** ఈసీఐఎల్ వ్యవస్థాపకుడు డాక్టర్ డా.ఎ.ఎస్ రావు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేసి భారత దేశ ఖ్యాతిని పెంపొందించిన వ్యక్తి అన్ని, దేశరక్షణ కోసం చేసిన పరిశోధనలు, సేవలు చిరస్మరణీయమని శాస్త్రవేత్తలు రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, నాగేశ్వర్ రావు, ఈసీఐఎల్ రిటైర్డ్ ఉద్యోగి పులుసు భాస్కరరావు కొనియాడారు. శుక్రవారం డా.ఎ.ఎస్.రావు నగర్ కాలనీలోని హెూమ్ జె ఫంక్షన్ హాల్ లో ఏ ఎస్ రావు నగర్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు 110 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వరంగల్ ఎన్ఐటి కెమిస్ట్రీ రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎ.రామచంద్రయ్య, ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఈసీఐఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ పులుసు భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య మాట్లాడుతూ.. సైన్స్ తోనే అభివృద్ధి జరుగుతుందని, సైన్స్ వల్ల సమాజం మూడు అడుగులు ముందుకు వేస్తూ ఉంటే, మూడ విశ్వాసాల వల్ల ఆరు అడుగులు వెనక్కి వెళుతుండటం ఎదుగు తున్న దేశానికి ఎంతమాత్రం సహేతుకం కాదు. హేతుబద్దత శాస్త్రీయ దృష్టి లోపించిందనే స్పష్టంగా కనిపిస్తున్నది. సమాజంలో మూడ విశ్వాసాలు పోగొట్టి ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం కల్పించడం అనే లక్ష్యంగా డాక్టర్ ఏ.ఎస్. రావు కృషి చేశారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్లు గ్రామంలో 1914 సెప్టెంబర్ 20న సాంబశివరావు జన్మించారు. విజ్ఞానశాస్త్రములో మాస్టరు డిగ్రీ అందుకొని అక్కడే అధ్యాపకునిగా ఆరు సంవత్సరాల పాటు పరిశోధనలు సాంబశివరావు చేశాడు. విశ్వవిద్యాలయములో 1946 స్టాన్ఫర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ చేయటానికి ప్రతిష్ఠాత్మక టాటా ఉపకార వేతనాలకు ఎన్నికైనాడు. 1947లో స్టాన్ఫర్డ్ నుండి ఇంజనీరింగు పట్టాపుచ్చుకొని భారతదేశము తిరిగివచ్చిన తర్వాత భారతదేశ అణుశక్తి విభాగములో అణు శాస్త్రవేత్తగా చేరాడు. అక్కడ హెూమీ బాబా వంటి ప్రముఖులతో కలసి పనిచేశాడు. ఈయన 2003, అక్టోబర్ 31న మరణించాడు. సాంబశివరావు హెూమీ భాభా విక్రం సారాభాయ్ లతో కలసి పనిచేశాడు. అతడు భారతదేశంలో గల యువ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నారనే పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగించాడు.



ప్రతిభావంతులలో ఒకరైన సూరి భగవంతం లతో కలిసి ఒక ఎలక్ట్రానిక్స్ భాభా కమిటీ పరిశ్రమల అభివృద్ధికి ఎలక్ట్రానిక్స్ అధ్యయనం భారతదేశంలో ఎలా ఉండాలో పరిపూర్ణ నివేదికను, సూచనలను అందజేసింది. నమ్మకానికి ప్రయోగాత్మక అనుభవాలకు గుర్తుగా ఉంది. ఈ నివేదిక ప్రాప్తికి భారత ప్రభుత్వం స్వంతంగా ఈసీఐఎల్ అనే సంస్థను 1967 ఏప్రిల్ 11 లో స్థాపించింది. దీనికి ఛైర్మన్ గా సారాభాయి, మొదటి బోర్డు డైరక్టర్ అయిన రావు మేనేజింగ్ డైరక్టర్ గా వ్యవహరించారు. మొదటి పది సంవత్సరాలలో రావు ఈసీఐఎల్ కు చుక్కానిగా ఉండి ఉత్పత్తి సామర్థ్యాన్ని, వ్యాపారాన్ని, సహాయాన్ని మరియు ఉపాధి సామర్థ్యాన్ని విశేషంగా పెంచారు. భారత ప్రభుత్వం 1971 లో ఎలక్ట్రానిక్స్ కమిషన్‌లో ముఖ్య సభ్యునిగా నియమించింది. డా. ఎ.ఎస్.రావు ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త, ఇంజనీరు, వ్యవస్థాపకుడు నాయకుడు. స్వదేశంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించడంలో భారత అణు రియాక్టర్లను నియంత్రించు వ్యవస్థలను అభివృద్ధిచేయుటకు కాస్మిక్ కిరణాలపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్త. ఆయన ప్రసిద్ధ మానవతా వాది మరియు సామ్యవాది. ఆయన మధ్య తరగతి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాడు. ఆయన కాలంలో సామాన్య ప్రజలకు మరుగుదొడ్లు కట్టించుటకు విశేషకృషి చేయడం ఆయనకు ప్రజలపై ఉన్న అభిమానానికి గుర్తుగా చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ కన్స్ట్రక్షన్స్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, ఉపాధ్యక్షులు నాగయ్య, కార్యదర్శి సోమయ్య చారి, సంయుక్త కార్యదర్శి బసవేశ్వర రావు, కోశాధికారి దామోదర్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు రామలక్ష్మి, రంజన మాలత్కర్, సుబ్బారావు, రాజమల్లు, విజయ్ కుమార్, రామ్మూర్తి, టి. శ్రీనివాస్, డాక్టర్ ఏఎస్ రావు నగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

# అందేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- లబ్ధి దారులకు కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు కూకట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి లు పాల్గొని లబ్ధి దారులకు కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, మేకల రమేష్, ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మధు గౌడ్, సతీష్ గౌడ్, మరియు శివ చౌదరి, బచ్చు మల్లీ, మాధురి రాము, నరసింహ, జ్యోతి వనజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణవాడి వీధి నెంబర్ 2లో వీధి లైట్లు వెలగకపోవడం తదితర సమస్యపై, బేగంపేట డివిజన్ కాంగ్రెస్ నాయకులు మునీర్ ఖాన్ దృష్టికి



**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి),** బ్రాహ్మణవాడి వీధి నెంబర్ 2 లో వీధి లైట్లు వెలగకపోవడం వంటి సమస్యపై, బేగంపేట డివిజన్ కాంగ్రెస్ నాయకులు మునీర్ ఖాన్ దృష్టికి రావడంతో, ఆయన సత్వరమే ఈ విషయం సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ దృష్టికి తీసుకెళ్లారునీలిమ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులను సంప్రదించి, సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించడంలో విజయం సాధించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజల సంక్షేమం పట్ల చూపే కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. స్థానిక సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందించడం, ప్రజల అవశ్యకతలకు ప్రాధాన్యం ఇవ్వడం అనే తత్వం నీలిమ గారి నిబద్ధతను మరోసారి నిరూపించింది.బ్రాహ్మణవాడి వీధినెంబర్ 2 వాసులు నీలిమచర్యలను అభినందించడమే కాకుండా, కాంగ్రెస్ నాయకత్వం క్రింద వారు పొందిన సత్వర పరిష్కారం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో, స్థానిక సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నేతలు చూపించే నిబద్ధత మరింత బలపడింది.కోట నీలిమ వంటి నాయకుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించేలా కృషి చేస్తుంది, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది.అని తెలిపారు

## మహంకాళి నగర్‌లో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న కూకట్ పల్లి సీఐ ముత్తు



**కూకట్ పల్లి నవభూమి ప్రతినిధి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ లో వినాయక భక్త బృందం అధ్యక్షులు లద్దె నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శుక్రవారం జరిగిన నిమజ్జన మహోత్సవంలో పాల్గొన్న కూకట్ పల్లి సిఐ ముత్తు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సిఐ నీ శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా సిఐ ముత్తు మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం ఉత్సవం జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి ప్రభాకర్ రావు, అంబాల మహేష్ గౌడ్, లద్దే రాకేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 నవభూమి :** టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.డిపోచంపల్లి 120 కాలనీలో శంకరయ్య (64) టివిఎస్ లూనా మీద వస్తుండగా, ప్రమాదవశాత్తు వేగంగా టిప్పర్ ఢీకొనడంతో మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ కేసును దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయకుడికి ఘనంగా పూజలు

■ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు సిఐ లు ముత్తు, వెంకటేశ్వరరావు, వెంకటయ్యలు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేపీహెచ్ బీ టెంపుల్ బస్ స్టాప్ నందు కల్చర్ అసోసియేషన్ గణేష్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమానికి కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస రావు, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, కూకట్ పల్లి సీఐ ముత్తు, కేపీహెచ్ బీ సిఐ వెంకటేశ్వరావు హాజరైయ్యారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శేరి సతీశ్ రెడ్డి మమత దంపతులు గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శనివారం జరగబోయే నిమజ్జన కార్యక్రమానికి బందోబస్తు సహాయ సహకారాలు అందించాలని పోలీస్ అధికారులకు శేరి సతీష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి, కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దళిత రత్న మేకల్ మైకేల్, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పిడికిడి గోపాల్ చౌదరి. లక్ష్మీనారాయణ, బిజెపి లక్ష్మి, సుభాష్, కళ్యాణ్, మణీ, బాబున్న, రామకృష్ణారెడ్డి, మోహిస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఆంథే కిచెన్..
# సీతక్క చేతుల మీదుగా ప్రారంభం

**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి),** హైదరాబాద్‌లోని ఆంథే కిచెన్ అనేది రుచి అగర్వాల్ యొక్క మానస పుత్రిక , ఇది ఒక ప్రత్యేకమైన డైనింగ్ అనుభూతిని సృష్టించాలనే లక్ష్యంతో , ఆహార పరిశ్రమ పట్ల అమితాభిరుచి కలిగిన రుచి దీనిని ఏర్పాటు చేశారు. దక్షిణ భారత రుచులపై రుచికి ఉన్న ప్రేమ మరియు ఆతిథ్యం రంగం పట్ల ఆమెకున్న అంకితభావం ఆంథే కిచెన్ పుట్టుకకు తోడ్పడింది.అసలైన తెలంగాణ వంటకాల రుచులను భోజన ప్రేమికులకు చవి చూపించటం ద్వారా వినూత్నమైన కలినరీ యాత్ర చేయించాలనేది రుచి యొక్క లక్ష్యం. అతిథులు ఈ ప్రాంతం యొక్క శక్తివంతమైన మరియు విభిన్న రుచులను ఆస్వాదించగల స్థలాన్ని సృష్టించడం కోసం ఆమె తపించారు. ఆంథే కిచెన్‌లోని ప్రతి వంటకం, సూక్ష్మ అంశాల పట్ల కూడా మెరుగైన శ్రద్ధ చూపుతూ రూపొందించబడింది. దక్షిణ భారత కలినరీ సంప్రదాయాల గొప్పతనాన్ని కలిగి ఉంటుంది, అదే సమయంలో స్థానిక పదార్థాలుమరియుసాంకేతికతలకు కట్టుబడి ఉంటుంది.నిజానికి బొంబాయికి చెందినప్పటికీ, ఇద్దరు పిల్లల తల్లిగా , రుచి యొక్క లక్ష్యం కేవలం ఆహారాన్ని అందించడమే కాదు, సమాజంలో ప్రాంతీయ వంటకాల పట్ల లోతైన



అవగాహన పెంపొందించడం. నాణ్యత, ప్రామాణికత మరియు ఆత్మీయ ఆతిథ్యంపై దృష్టి సారించి, ఆంథే కిచెన్ ఒక ప్రియమైన భోజన గమ్యస్థానంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది, అతిథులకు సంప్రదాయం మరియు ఆవిష్కరణలు రెండింటినీ వేడుక జరుపుకునే అనుభవాన్ని అందిస్తుంది. రెస్టారెంట్‌తో పాటు, ఆంథే కిచెన్ క్యాటరింగ్ సేవలను కూడా అందిస్తుంది, ప్రత్యేక కార్యక్రమాలు మరియు సమావేశాలకు తెలంగాణ యొక్క శక్తివంతమైన రుచులను తీసుకువస్తుంది.

# అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి మహోత్సవం





**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి),** కిన్నెర ఆర్ట్ థియేటర్స్, అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో, పద్మవిభూషన్, నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి మహోత్సవం అత్యంత వైభవంగా సుమన్ సన్మానం అందుకున్నారు అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో మూడురోజులు కన్నుల పండగజరిగింది కిన్నెర ఆర్ట్ థియేటర్స్ అధినేత రఘురాం ఆలైడ్ ఆర్టిస్ట ఆడిటోరియం జనరల్ సెక్రటరీ కామేశ్వరరావు ఆధ్యర్యంలో ఘన సన్మానం చేశారు ముఖ్య అతిథిగా సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ సుమన్ వేంకటేశ్వర స్వామి పాత్రలో జీవించారని కొనియాడారు. ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయని చెప్పారు వారు ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసారు ఏడాది కాలంగా మా ఆడిటోరియంలో లలిత కళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నాము ఇక్కడ కార్యక్రమాలు ప్రజలు కు మంచి అనుకలంగా ఏర్పాటు చేశామని తెలిపారు అలాగే బెస్ట్ ప్రైసెస్ లో హిమాయత్ నగర్ మైన్ రోడ్ కే ఉండటం వలన ఏకువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహించుకోవాలని కోరారు. రేలంగి నరసింహారావు ప్రముఖ సినీ దర్శకులు, సిరిష్ట అతిథి శ్రీ బి. రాజగోపాలరావు డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలంగాణ రాష్ట్రంవోలేటి పార్వతీశం ప్రముఖ సాహితీవేత్త గౌరవ అతిథి శ్రీ బి.జె. ఆనంద్ కుమార్ అధ్యక్షులు, ఎవఐ. స్టూడియో అక్కినేని ఆత్మీయ పురస్కారం సందర్భంగా ఏర్పాటు చేసిన సినీ సంగీత విభావరి శ్రోతలను మరింత అలరించాయి శ్రీ వై. ఎస్. రామకృష్ణవ్యాఖ్యాత శ్రీమతి లలిత నేమాన

# హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనం




**హైదరాబాద్ , సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి-** హుస్సేన్ సాగర్ లో గణేష్ నిమజ్జనం శుక్రవారం జరిగింది గణేష్ నిమజ్జనికి వచ్చే భక్తి ఉద్దేశించి కాంగ్రెస్ నాయకుడు నెట్ వెంకటేష్ మాట్లాడుతూ భక్తులు శాంతియుతంగా గణేష్ నిమజ్జనం చేసుకోవాలని కోరారు మహేష్ జండాల నేత గణేష్ విగ్రహాలకు స్వాగతం పలికారు ఇందు సాటే విధంగా హిందూ ముస్లింల ఐక్యతను చాటే విధంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించాలని వెంకటేష్ కోరారు ఉప్పల్ నుంచి గణేష్ విగ్రహం తీసుకొచ్చారు ఎల్బీనగర్ నుంచి మరికొంత తీసుకొచ్చారు జనరల్ నాగాలాండ్ నుంచి వివిధ ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొచ్చారు శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం కొనసాగింది

# 76th బ్యాచ్ ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం







**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి-** సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో 76th బ్యాచ్ ఐ.పీ.ఎస్ పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో లియూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హెూం అఫైర్స్ శ్రీ. నిత్యానంద రాయ్ పాల్గొన్నారు.

# చిరంజీవికి అక్కినేని అవార్డ్..

## ఇకపై రెండేళ్లకోసారి అవార్డు ప్రదానం

## నాగార్జున వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి**-తెలుగు చిత్రపరిశ్రమలోనే కాకుండా భారతీయ చలన చిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన చిత్ర ప్రముఖులకు తన పేరుతో జాతీయ అవార్డ్ ఇచ్చి సత్కరించాలని ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు తన పేరుతో జాతీయ అవార్డ్ ప్రారంభించి తొలిసారిగా 2006లో బాలీవుడ్ నటుడు దేవానంద్‌కు ఇచ్చారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ అవార్డులు ఇవ్వడం కోసం టి.సుబ్బరామిరెడ్డి అధ్యక్షుడిగా కోటి రూపాయల మూలధనంతో అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇక అప్పటినుంచి షబనా అజ్మీ, అంజలీదేవి, వైజయంతి మాల, లతా మంగేష్కర్, కె.బాలచందర్, హేమమాలిని, శ్యామ్ బెనగల్ వరుసగా అక్కినేని జాతీయ అవార్డ్ అందుకున్నారు.

ఆ తర్వాత అవార్డ్ ప్రదానానికి రెండేళ్ల గ్యాప్ వచ్చింది. 2014లో తిరిగి అమితాబ్ బచ్చన్‌కు అవార్డ్ ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ రెండేళ్లు గ్యాప్ వచ్చింది. 2016లో తిరిగి జర్నలిస్ట్ గుడిపూడి శ్రీహరికి ఏయన్నార్ అవార్డ్ ఇచ్చారు. ఆ తర్వాత దర్శకుడు రాజమౌళి, శ్రీదేవి, రేఖ ఈ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత మళ్లీ గ్యాప్ వచ్చింది. ఐదేళ్ల అనంతరం తిరిగి ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవికి ఏయన్నార్ జాతీయ అవార్డ్ ఇవ్వనున్నట్లు నాగార్జున శుక్రవారం ప్రకటించారు. వచ్చే నెల 28న ఈ అవార్డ్‌ను ఆలిండియా మెగాస్టార్ అమితాబ్ చేతుల మీదుగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇకపై రెండేళ్లకు ఒకసారి ఈ అవార్డ్‌ను ప్రదానం చేయనున్నట్లు నాగార్జున వెల్లడించారు. ఈ విషయం చెప్పగానే చిరంజీవి ఎమోషనల్ అయ్యారనీ, ఇంతకంటే పెద్ద అవార్డ్ లేదన్నారని నాగార్జున చెప్పారు.

## 9 నెలల మా పాలనను చూసి ప్రజలు సంతోషంగా ఉన్నా

# ప్రతిపక్షాలు అసంతృప్తిగా ఉన్నాయి

■ గాంధీ భవన్ మీడియా సమావేశంలో

గజ్జెల కాంతం టిజేఏసి చైర్మన్




**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి ),** గాంధీ భవన్ మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడుగజ్జెల కాంతంటిజేఏసి చైర్మన్ మాట్లాడుతూ 9 నెలల మా పాలనను చూసి ప్రజలు సంతోషంగా ఉన్నా ప్రతిపక్షాలు అసంతృప్తిగా ఉన్నారు.మా ముఖ్యమంత్రి భాష కరెక్ట్ గా లేదు అని హరీష్ రావు మాట్లాడుతున్నాడు.10 ఏళ్ళు పాలన లో ఉన్నా దేశ ప్రధాని తో ఎలా మాట్లాడాలో కేసీఆర్ నేర్చుకోలేదు. భాష గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదు.బీఆర్ఎస్ కి నిజంగానే అణగారిన వర్గాల పై ప్రేముంటే వర్కింగ్ పీసిడెంట్ పదవి నుంచి కేటీఆర్ ని తొలగించి ఒక దళితుడి ని నియమించండి.అర్హత ఉండి రుణమాఫీ అందని రైతులందరికీ త్వరలోనే రుణమాఫీ అందిస్తాం.తమ హయం లో రుణమాఫీ చేయకుండా ఇప్పుడు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కి ఎక్కడిది?బీజేపీ నేతలు కుట్ర చేసి బంగారు లక్ష్మణ్ లంచం తీసుకున్నాడనే నింద మోపి జైలుకు పంపారు. బీఆర్ఎస్ బీజేపీ ఎంత దోచుకున్నారోప్రజలకుతెలపడం కోసం ఒక ప్రజా వేదికను ఏర్పాటు చేయబోతున్నాంఈ చర్చకి అన్ని సంఘాల ప్రజలు హాజరవ్వాలని కోరుతున్నా.గజ్జల కాంతం..ఊట్ల వర ప్రసాద్. టీపీసీసీ నాయకులు ముప్పు బిక్షపతి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది

■ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 56 మంది లబ్ధిదారులకు రూ.56,06,496 లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి చెక్కుల రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 56 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, జిల్లా గణేష్, అనిల్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, అష్రాఫ్, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**నవభూమి ప్రతినిధి హయత్ నగర్** -ముఖ్యఅతిథి : రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ సుంకోజు కృష్ణమాచారి: మనమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విశ్వశాంతి కై విశ్వ యజ్ఞం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రంగారెడ్డి జిల్లా వారి సౌజన్యంతో కుంట్లూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణంలో మహా యజ్ఞం నిర్వహణ సభా అధ్యక్షులు లింకోజు యాదగిరి ఆధ్వర్యంలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింపు విశ్వశాంతి యజ్ఞాన్ని నిర్వహించాము విశ్వానికి సృష్టి అయిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ముందు తరాలకు దిక్సూచిగా నిలిచాడు కృష్ణమాచారి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత చక్కటి దేవాలయ నిర్మాణం ఉన్నందుకు మనందరం ఎంతో అదృష్టవంతులం గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఇక్కడి వారంతా చందాలు ఏర్పాటు చేసి గోడ నిర్మాణానికి కృషి చేద్దామని తెలియజేశారు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ నిర్మాణానికి నా వంతు సహాయం 25 వేల రూపాయలు ఇస్తున్నాను అని ప్రకటించనైనది ఎవరి శక్తి కొద్దిగా వారు సహాయాన్ని అందించి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు ఇక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను అందించాము కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీర్పేట పసునూరి బిక్షపతి చారి స్థానిక కార్పొరేటర్ శ్రీరాములు జోరుక రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దకొలిమి బ్రహ్మచారి అందోజు దయానంద చారి ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి అధ్యక్షులు బైరోజు మాణిక్ చారి వర్కింగ్ ప్రెసిడెంట్ మునగాల మనోజ్ కుమార్ చారి ఉపాధ్యక్షులు నామోజు బిక్షపతి వెంకటాచారి ప్రచార కార్యదర్శి నామోజు శ్రీనివాస చారి బౌరోజు శ్రీనివాసచారి సహాయ కోశాధికారి నార బత్తుల లింగా చారి పులిగిల్ల శ్రీనివాస చారి రాజోజు బ్రహ్మచారి కాలనీ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గణనాథుల నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 ( నవభూమి ప్రతినిధి)** ణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా ఈరోజు కుత్బుల్లపూర్ నియోజకవర్గంలో పలు అసోసియేషన్ మరియు యువజన సంఘం సభ్యులు వారు నిర్వహించిన మహా గణపతినీ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అసోసియేషన్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 128 డివిజన్ చింతల్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్ లో వినాయక చవితి ఉత్సవాల సందర్బంగా కాలనీ వాసులు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలో ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరీన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,128 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి, ఎస్ .మనోహర్, రాంరెడ్డి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన సిబిఎస్ఈ-
# 7 క్లస్టర్ బాలికల బాస్కెట్ బాల్





**శామీర్‌పేట, సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి) :** శామీర్ పేట్ ఎక్సలెన్షియా CBSE-7 బాస్కెట్ బాల్ బాలికల క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతదేశం తరపున అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారిని పుష్ప సింతల్ కుమార్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నార్మన్ ఇస్సాక్ హాజరైయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని, క్రీడలు జీవితంలో క్రమశిక్షణ, ఒదిగి ఉండడం నేర్పుతాయి అని చెప్పారు .గెలిచామని గర్వపడకూడదు ఓడామని నిరుత్సాహపడకూడదు, ఓటమి గెలుపుకు నాంది అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ వెంకట్ మురికి మాట్లాడుతూ తమ కళాశాలలో టోర్నమెంట్ నిర్వహించడం ఎంత సంతోషగా ఉందని అన్నారు. ఈ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి అండర్ -14, అండర్ -17, అండర్ -19 విభాగాలలో క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎక్సలెన్సీ కళాశాలలో భారతదేశంలో ఉన్న వివిధ క్రీడలు పోటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెన్షియా సీఈఓ ఈశ్వరన్ , బాయ్స్ క్యాంపస్ సెంటర్ హెచ్వోడి రమేష్ , ప్రిన్సిపల్ నీరజ కౌశిక్ , సీబీఎస్ఈ ఫౌండేషన్ అకాడమిక్ హెడ్ ఏక్ నాథ్ పాఠశాల అధ్యాపకలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్లలో స్థానిక కోటాలో కేటాయించిన
# ప్లాట్లను స్థానికులకే మంజూరు చేయాలి

- ఆకుల సతీష్
- రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారుల, హౌజింగ్ బోర్డు ప్రయత్నాలను విరమించుకోవాలి
- కలెక్టర్, ఆర్డీవో కు ఫిర్యాదు: బిజెపి నాయకులు,



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్20:( నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి మండలంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్లో పేద ప్రజల కేటాయించగా స్థానిక కోటా కింద మంజూరు చేయడానికి ఖాళీగా ఉంచిన 134 ప్లాట్లు దుండిగల్ మండలం %ణ% పోచంపల్లి నందు డబుల్ బెడ్ రూమ్లలో 176 ప్లాట్లు స్థానిక కోట కింద మంజూరు చేయడానికి ఉంచినవి తక్షణమే స్థానిక మండలాల పరిధిలో అర్హులైన ప్రజలను ఎంపిక చేసి కేటాయించాలని, రెండు మండలాల కల్పి 310 ప్లాట్లను రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారులు హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నాలను తక్షణమే నిలిపి వేసే విధంగా స్థానిక అధికారులూ చర్యలు తీసుకోవాలని ఈరోజు కలెక్టర్ ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల కోసం ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం జరిగింది. ఈ పథకంలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు 2500 ప్లాట్ల అదేవిధంగా దుండిగల్ డిపోచంపల్లి నందు మూడు వేల పైచిలుకు డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లు నిర్మాణం జరగడమే కాకుండా గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా కేటాయింపులు చేయడం జరిగింది. నిర్మాణాలు దుండిగల్ బాచుపల్లి మండలాలను జరిగిన డ్రావిధానం వల్ల స్థానికులకి డబుల్ బెడ్ రూమ్ ల నందు ప్లాట్లు దక్కకపోవడంపై ప్రజల ఆగ్రహాన్ని గ్రహించిన గత ప్రభుత్వం లోకల్ ప్రజలకి డ్రాలో ఎంపిక చేయడం కోసం డబుల్ బెడ్ రూమ్ లో ప్లాట్లు దుండిగల్ డిపోచంపల్లిలో 176 నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు 134 ప్లాట్లు ఎవరికి కేటాయించకుండా స్థానిక ప్రజలకు ఎంపిక చేయడం కోసం ఉంచడం జరిగింది. కానీ నిన్న రాజేంద్రనగర్ (రంగారెడ్డి జిల్లా) రెవెన్యూ డివిజనల్ అధికారి డిపోచంపల్లి మరియు బాచుపల్లి నందు 310 ప్లాట్ లని స్థానికులకు కేటాయించకుండా రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇవ్వడం కోసం క్షేత్రస్థాయి పర్యటనకు రావడంపై మేము తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా%శీ%. హైదరాబాద్ చుట్టుపక్కల డబుల్ బెడ్ రూమ్లో నందు లోకల్ కోట కింద కొన్ని ప్లాట్లను కేటాయించి లాటరీ తీసి వారికి కేటాయించిన విధంగానే దుండిగల్ మండలం నందు డిపోచంపల్లి బాచుపల్లి మండలంలో స్థానిక కోటా కింద ఇల్లు కేటాయించడానికి ఉంచిన వాటిని తక్షణమే స్థానికంగా డబుల్ బెడ్ రూమ్ లో కోసం అప్లై చేసుకున్న వారిలో నుంచి లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసి స్థానికులకే 310 మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవరావు, ఎల్ల స్వామి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.








## కనుల పండుగగా గణనాథుని శోభాయాత్ర పాల్గొన్న ఎంఎల్ఏ అరికపూడి గాంధీ

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి)**, శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ పరిధిలో న్యూ హాఫీజ్పేట్ మార్తాండ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోకనులపండుగగాగణనాథునిశోభాయాత్ర. ఈ కార్యక్రమంలో యువతి యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు యువకులు చేసిన నృత్యాలు భక్తులను అలరించేముఖ్య అతిధులు అరికపూడి గాంధీ శాసనసభ్యులు, మాజీ కార్పొరేటర్ నీలం రవీంద్ర ముదిరాజ్, ముఖ్యఅతిదులు. పాల్గొన్నారు.









## ఎస్ఎల్‌బిసి టన్నెల్ పూర్తికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- నల్లగొండ-నాగర్ కర్నూల్ జిల్లాల సరిహద్దుల్లోని మన్నెం వారిపల్లె నుండి
- నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కామెంట్స్



**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి–** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్ట్ ల పూర్తికి ప్రణాళికలు ఇకపై శరవేగంగా పనులు కొనసాగుతాయి ఉచితంగా శ్రీశైలం నుండి వచ్చే గ్రావిటీని వదిలిపెట్టి కేసీఆర్ ఎత్తిపోతల పథకాలపై ఎందుకు దృష్టి పెట్టారో తెలియడం లేదు 3,500 కోట్లు ఖర్చు పెడితే ఎస్.ఎల్.బి.సి ఏనాడో పూర్తి అయి ఉండేది ఇది పూర్తి అయితే శ్రీశైలం నుండి 30 టి.యం.సి ల నీరు నల్లగొండ జిల్లాకు చేరి ఉండేది ఎస్.ఎల్.బి.సి ని వదిలిపెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ కు లక్ష కోట్లు,పాలమూరు-రంగా రెడ్డి ఎత్తిపోతల పథకానికి 25,000 కోట్లు,సీతారాంసాగర్ ప్రాజెక్ట్ కు 10,000 కోట్లు ఖర్చు పెట్టారు పదేళ్లు పాలించిన వారి నిర్వాకం తోటే ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదు ఇదే పూర్తి అయితే నల్లగొండ జిల్లాలో నాలుగు లక్షల పై చిలుకు పంటపొలాలు సస్యశ్యామలంగా మారేవి. సుమారు 700 గ్రామాలకు సురక్షితమైన త్రాగు నీరు అంది ఉండేది ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్ట్ అద్భుతమైన డిజైన్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఉచితంగా శ్రీశైలం నుండి గ్రావిటీ సై చేపట్టిన ప్రాజెక్టు ఇది గ్రావిటీ మీద నడిచే ఈ ప్రాజెక్ట్ ను కేసీఆర్ ఎందుకు నిర్లక్ష్యం చేశారో అర్ధం కావడం లేదు గ్రావిటీని వదిలి పెట్టి ఇతర ప్రాజెక్ట్ లపై కేసీఆర్ లక్షల కోట్లు ఖర్చు చేశారు టన్నెల్ పూర్తికి సరిపడా నిధులు విడుదల చేస్తాం -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్. ఎల్.బి.సి టన్నెల్ పూర్తికి ప్రభుత్వం సన్నద్ధమౌతుందని రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై శరవేగంగా పనులు పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పం అని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం రోజు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రోడ్లుభవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో కలసి నల్లగొండ-నాగర్ కర్నూల్ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న మన్నెంవారి పల్లెలో ఎస్. ఎల్.బి.సి టన్నెల్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ-ఉమ్మడి పాలమూరు జిల్లాల ప్రజాప్రతినిధులతో టన్నెల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్ట్ ల పనులను శరవేగంతో త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు. పదేళ్ల కేసీఆర్ పాలన నిర్వహకమే ఎస్.ఎల్.బి.సి పూర్తి కాకపోవడానికి కారణమైందని ఆయన ఆరోపించారు. సవరించిన అంచనాల ప్రకారం పనులు పూర్తి చేస్తే 3,500 కోట్లతో ఈ ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి అయి ఉండేదని ఆయన అన్నారు. ఉచితంగా శ్రీశైలం నుండి గ్రావిటీ ద్వారా పూర్తయ్యే దీనిని వదిలి పెట్టి ఎత్తిపోతలు అంటూ కాళేశ్వరం మీద లక్ష కోట్లు,సీతారామ సాగర్ ప్రాజెక్ట్ కు పదివేల కోట్లు,పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు అంటూ 25 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అదే 3,500 కోట్లు ఖర్చు పెట్టి ఎస్.ఎల్.బి.సిని పూర్తి చేసినట్లయితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలు సస్యశ్యామలం అయ్యేవన్నారు. అంతే గాకుండా 700 పై చిలుకు గ్రామాలకు సురక్షిత త్రాగునీరు అందేదని ఆయన తెలిపారు. అటువంటి అద్భుతమైన ప్రాజెక్ట్ ను ఎందుకు కేసీఆర్ విస్మరించారు అన్నది ఇప్పటికీ భోద పడడం లేదన్నారు. ఎస్.ఎల్.బి.సి ని పూర్తి చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడమే తమ ముందున్న కర్తవ్యమని...సరిపడా నిధులు కేటాయించి సకాలంలో పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.





## మూడు లక్షల కోట్లు దోపిడీ చేసిన.కుటుంబం మీది: కేటీఆర్,కేసీఆర్ హరీష్ రావుపై గజ్జల కాంతం ఫైర్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి )**, గాంధీభవన్ మీడియాస మావేశంలో గజ్జలకాంతం. మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం తెలంగాణా రాష్ట్రాన్ని దోసుకున్నారని ఫైర్ అయ్యారు వారు నోరు మనసు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు మా ముఖ్యమంత్రి నీ నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ అంటే పెదాల పార్టీ అని మేము ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాము మా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దళితుడు, మా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు బీసీ సామాజిక వర్గానికి చెందినవారు కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలు కలిగిన పార్టీ మాది దొరల పార్టీ కాదు అని ఎద్దేవా చేసారు. ఇప్పటికైనా నిజాలు తెలుసుకో కేటీఆర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఊట్ల వర ప్రసాద్. టీపీసీసీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పు బిక్షపతి పాల్గొన్నారు




## హిందువులపై దాడి జరిగితే సహించేది లేదు

- శ్రీరాములు అందెల
- దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి - శ్రీరాములు అందెల





**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో నిన్న రాత్రి మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఒక వర్గం తీసినటువంటి ర్యాలీలో కొందరు హిందువుల ఇండ్లపై రాళ్లతో దాడి చేశారు, దాడి చేస్తూ స్థానికంగా నివసిస్తున్నటువంటి హిందువులను చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారని అక్కడ హిందువులు ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం రోజు ఉదయం భగత్ సింగ్ నగర్ కి చేరుకొని స్థానిక హిందువులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని అందించారు ఈ సందర్భంగా శ్రీరాములు పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్నారు, లేని యెడల దీనిపై పెద్ద ఎత్తున ఆందోళనలు ఉంటాయని, శాంతిభద్రతులు లోపిస్తే దీనికి పూర్తి బాధ్యత పోలీస్ శాఖ వారే బాధ్యత వహించాలని అని అన్నారు అనంతరం సరూర్నగర్ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రెస్ మీట్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, చిన్న సురేష్ ముదిరాజ్, కిరణ్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య పరిస్థితులపైన ముగ్గురితో బిఆర్ఎస్ కమిటీ నియమించిన కేటీఆర్

## హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు రాష్ట్రంలోని పలు అసుపత్రులను సందర్శించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న కమిటీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి-** మాజీ ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ రాజయ్య అధ్యక్షతన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో త్రీ సభ్య కమిటీ గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పతనంపైన భారత రాష్ట్ర సమితి ఒక నిజనిర్ధారణ, అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఏర్పాటు చేసిన ఈ కమిటీ మాజీ ఉప ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ రాజయ్య తో పాటు మాజీ ఏంఏల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఏంఏల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కమిటీలో ఉంటారు. డాక్టర్ రాజయ్య ఆధ్వర్యంలో ఈ కమిటీ గాంధీ ఆసుపత్రి తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రిలను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తికి నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి)** రెం,డేళ్ల క్రితం విద్యుత్ షాక్ గురైన సెంట్రింగ్ కూలీ త్రిపాల్ నాయక్ జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్పలోని రెండవ అంతస్తులు పనిచేస్తుండగా పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ తగలడంతో శరీరం పాక్షికంగా కాలడంతో గాయాల పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి బాధితుడిని ఆదుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవల బాధితుడికి విద్యుత్ శాఖ నుంచి రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం మంజూరు కాగా ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బాధితుడు త్రిపాల్ నాయక్ కు విద్యుత్ శాఖ అధికారులు శాంక్షన్ చేసిన చెక్కును అందజేశారు.

# అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కోదండ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముప్పు బిక్షపతి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి ),** అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ కమిషన్ చైర్మన్ గా ఎన్నికైన కోదండ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పు బిక్షపతి ఈ సందర్భంగా వారు అనేక విషయాలు చర్చించారు

# అంతర్జాతీయ విద్యా, నైపుణ్య సదస్సు

## ■ విద్యలో విప్లవాత్మక మార్పులు




న్యూ ఢిల్లీ లో నిర్వహించిన అంతర్జాతీయ విద్యా మరియు నైపుణ్య సదస్సులో ప్రముఖులు, నిపుణులు, మరియు విద్యా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు క్రికెట్ లెజెండ్ రాహుల్ ద్రావిడ్ గారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్ మరియు TRSMA రాష్ట్ర సలహాదారు కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, %ు=ాహీూ% రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ గారు మరియు నిసా (%చీ×ూూ%) అధ్యక్షుడు డాక్టర్ కుల్భూషణ్ శర్మ గారు హాజరయ్యారు. సదస్సులో రాహుల్ ద్రావిడ్ గారు విద్యలో క్రీడల ప్రాధాన్యతను, విద్యార్థుల్లో జట్టుగా పనిచేసే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, మరియు పట్టుదల వంటి జీవిత నైపుణ్యాలను పెంపొందించడంలో క్రీడల పాత్రను వివరించారు. అంతేకాక, టెక్నాలజీ విద్యను ఎలా మలుపు తిప్పుతుందో, కొత్త విధానాలను విద్యా కార్యక్రమాల్లో ఎలా ప్రవేశపెట్టవచ్చో వివరించారు.తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్ గా, కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు విద్యలో పర్యావరణ అవగాహన మరియు పచ్చ పద్ధతుల అనుసరణ గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. పర్యావరణాన్ని కాపాడే విధానాలను విద్యలో అమలు చేయడం వల్ల భవిష్యత్తు తరాలను గ్లోబల్ చలెంజ్‌లను ఎదుర్కోవడానికి సిద్ధం చేస్తుందని ఆయన వివరించారు. %ు=ాహీూ% రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ గారు, మారుతున్న విద్యావిధానాల ప్రకారం పాఠశాలల నిర్వహణలో మార్పులు తీసుకురావడం ముఖ్యమని, అలాగే నూతన అధ్యాపన విధానాలను టెక్నాలజీ ఆధారిత పద్ధతులను తీసుకురావడంలో పాఠశాలల నాయకత్వం కీలకమని తెలియజేశారు.

నిసా (%చీ×ూూ%) అధ్యక్షుడు డాక్టర్ కుల్భూషణ్ శర్మ గారు, పాఠశాలల స్వయం ప్రాభుత్వం, విద్యలో సమగ్రత మరియు విద్యార్థులకు గ్లోబల్ పోటీలు ఎదుర్కోవడానికి కావలసిన నైపుణ్యాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా పొందిన మార్గదర్శకాలతో, మా పాఠశాలలు టెక్నాలజీ, పర్యావరణ అవగాహన మరియు క్రీడల















ప్రాధాన్యతతో విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసే కార్యక్రమాలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నాము. విద్యాసదస్సు2024 రాహుల్ ద్రావిడ్ కొమటిబిరెడ్డి గోపాల్ రెడ్డి సాదుల మధుసూదన్ కుల్భూషణ్ శర్మ విద్యలో పరివర్తనలు పర్యావరణవిద్య క్రీడలపెంపొందన నైపుణ్యవిద్య

# నిసా సమావేశంలో పాల్గొన్న కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19, 2024:** నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ సాధారణ సభ నేడు న్యూఢిల్లీలో యశోభూమి కనరెన్స్ హాల్ ఘనంగా నిర్వహించబడింది. దేశం నలుమూలల నుండి ప్రముఖ విద్యావేత్తలు, సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని విద్యా రంగంలో ఉన్న సవాళ్లు, అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విద్యా విధాన సవరణలు, నవీన బోధనా పద్ధతులు మరియు స్వతంత్ర పాఠశాలల శక్తివంతమైన భవిష్యత్ పట్ల ప్రధానంగా దృష్టి సారించారు.

సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ కుల్భూషణ్ శర్మ ప్రధాన ప్రసంగం చేస్తూ, స్వతంత్ర పాఠశాలలు మరియు ప్రభుత్వ సంస్థలు కలిసి పనిచేయడం ద్వారా భారతదేశ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగస్వామ్యానికి అవసరాన్ని పునరుద్ఘాటించారు. చర్చల్లో విద్యను అందుబాటులోకి తేనుట, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుట సుస్థిర మరియు సమగ్ర విద్యావాతావరణాన్ని సృష్టించుట ముఖ్యాంశాలుగా నిలిచాయి.

ప్రముఖ విద్యావేత్తలు %ు=ాహీూ% రాష్ట్రాధ్యక్షుడు




మరియు అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ సలహాదారు సదుల మధుసూదన్, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ మరియు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి, కార్యదర్శి మిస్టర్ థామస్, రాష్ట్ర ప్రతినిధులు బ్రేయర్స్ తులాసి, పరంజ్యోతి మరియు కెన్నడీ జేవియర్ తదితరులు నూతన విద్యా విధానాలు, విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, బోధన పద్ధతులపై తాము చేసే కృషిని ప్రస్తావిస్తూ ముఖ్యాంశాలను పంచుకున్నారు.

ఈ సమావేశం, పాఠశాలలు, తల్లిదండ్రులు మరియు విధాన కర్తల మధ్య సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో, ప్రతిజ్ఞా తీర్మానంతో ముగిసింది. విద్య యొక్క సమాన అవకాశాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సమావేశములో వైస్ ప్రసిడెంట్ తులసి ప్రసాద్, పార్నజ్యోతి ,ప్రసాద్,అశోక్ టాఖురు తదితరులు స్టేట్ మెంబెర్స్ పాలుగోన్నారు

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ప్రముఖ సంఘ సేవకురాలు. చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కే సుధా రాణి



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి),** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ సంఘ సేవకురాలు కే సుధా రాణి వారు చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షు రాలు వారు గత20సంవత్స రాలుగా మహిళా దినోత్సవాలు రక్తదాన శిబిరాలు పేదవారికి బియ్యము చీరల పంపిణీ ఇవన్నీ చేస్తున్నా కానీ నాకు ఒక్క రూపాయి ఎవరూ ఇవ్వలేదు. ఆమె జీతంలో నుంచి సింహ భాగము అంటే 50వేల జీతంలో నుంచి 40 వేల రూపాయలు సామాజిక సేవా కార్యక్రమాల కోసమే ఖర్చు పెడుతున్నారు ఆమె సాయి బాబా ను తండ్రి ఉన్నాడు కాబట్టి నేను చేసింది మంచి పని అని నేను ఇన్ని కార్యక్రమాలు చేయగలిగాను వీల్ చైర్ ఇప్పించాను ఇద్దరికీ కంటి ఆపరేషన్లు చేయించాను ఇవాళ్ళ ద్వారా వచ్చిన మనీతో నాకు రివార్డుగా వచ్చిన ఐదు వేల రూపాయల్లో నుంచి ఒక్క రూపాయి కూడా నేను తీసుకున్న దాకలు ఇప్పటివరకు లేవు ఉండవు కూడా సాయిరాం

## గణపతి ఉత్సవాలకు రావాలని ఎమెల్సీ శంభీపూర్ రాజ్‌కు వినాయక యూత్ అసోసియేషన్ ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 : ( నవభూమి ప్రతినిధి)** ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని పలువురు ఆహ్వానించారు.

## బత్తెనపల్లి, బట్టిగూడెం గ్రామాల్లో వైద్య శిబిరం

**చర్ల సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బత్తెనపల్లి, బట్టిగూడెం గ్రామాల్లోడాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరంను నిర్వహించారు. గ్రామల్లో డ్రై డే ను పరిశీలించారు. 7 జ్వరం బాధితులకు రక్త పరీక్ష చేసి, మలేరియా లేదని నిర్దారణ చేసి చికిత్స చేయడం జరిగినది. 96 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగినది. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చెయ్యడం జరిగినది. అలాగే ప్రతి నెల గర్భిణీపరీక్షలు చేయించుట కొరకు హాస్పిటల్ కి రావాలని, సురక్షిత కాన్పు కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సత్యనారాయణపురం కి రావాలి అని చెప్పడం జరిగినది. జ్వరాలు వచ్చిన వెంటనే అశ్రద్ధ చెయ్యకుండా ఆసుపత్రికి కి రావలెనని చెప్పడం జరిగిందివ్యాధినిరోధక టీకాలు 0.5 సంవత్సర పిల్లలు తప్పకుండా వేయించుకోవాలి, దోమల వలన వచ్చే వ్యాధుల గురించి చెప్పడం జరిగినది. కాచి చల్లార్చిన నీళ్లు త్రాగాలి, నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఆశా యాంటి లార్వలు తెమీఫోస్ ద్రావణం చల్లా లనిఅందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలి. జ్వరం వచ్చిన వెంటనే ఆశా, రక్త పూతలు తీసి వారిని ఆసుపత్రి కి పంపించాలని ఆదేశించారు.

# హైదరాబాద్లో సమావేశమైన గ్లోబల్ లీడర్స్

■ కోల్డ్ చైన్ అనోకెన్ 2024లో కోల్డ్ చైన్ మేనేజ్మెంట్ భవిష్యత్తును రూపొందించడానికి హైదరాబాద్లో సమావేశమైన గ్లోబల్ లీడర్స్

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 20 (నవభూమి ప్రతినిధి),** పర్యావరణ అనుకూల లాజిస్టిక్స్ పరిష్కారాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడానికి బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం చేసుకోనున్నట్లు ఐటీ మంత్రి వెల్లడించారు. కోల్డ్ చైన్ భవిష్యత్తును రూపొందించడం: గ్లోబల్ లీడర్‌లను ఒకచోటచేర్చిన హైదరాబాద్సదస్సు పరిశ్రమల నిపుణులువిధాన రూపకర్తలు మరియు వాటాదారులతో కూడిన అంతర్జాతీయ సమావేశం, కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024 అద్భుతమైన విజయంతో ముగిసింది. భారతదేశంలోని హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమం, కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్‌లో స్థిరమైన ఆవిష్కరణలు మరియు స్థిరత్వం పై దృష్టి సారించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పరిశ్రమలు %డ% ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, గౌరవ అతిథిలు గా జయేష్ రంజన్, ఐఏఎస్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, పరిశ్రమలు %డ% వాణిజ్యం, డాక్టర్ ఈ.విష్ణువర్ధన్ రెడ్డి, ఐఎఫ్ఎస్ ప్రత్యేక కార్యదర్శి, పరిశ్రమలు %డ% వాణిజ్యం, సందీప్ ప్రకాష్, ఐ ఆర్ స్, చీఫ్ కమీషనర్, గూడ్స్ %డ% సర్వీసెస్ టాక్స్ %డ% కస్టమ్స్, హైదరాబాద్ జోన్, ప్రదీప్ పనికర్, సీఈఓ, జిఎంఆర్ హైదరాబాద్ విమానాశ్రయం తో పాటుగా ప్రత్యేక అతిథి గా వి.సంగీత, ప్రిన్సిపల్ కమీషనర్ మరియు కోల్డ్ చైన్ అన్‌బ్రాకెన్ చైర్మన్ సతీష్లక్కరాజుపాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పరిశ్రమలు %డ% ఐటీ శాఖ మంత్రి డిశ్రీధర్ బాబు,మాట్లాడుతూ లాజిస్టిక్స్‌లో పర్యావరణ అనుకూల పరిష్కారాలను కనుగొనడానికి మేము సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేస్తున్నాము. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం మేము బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం చేసుకున్నాము. పరిశ్రమకు తగిన పరిష్కారాలనుకనుగొనడానికి ఈసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యారంగానిక ితోడ్పాటుని అందించనుంది. అంతర్జాతీయ ప్రాముఖ్యత: 20ం దేశాల నుండి 350 కంటే ఎక్కువ మంది ప్రతినిధులు హాజరయ్యారు, సిసియుబి 2024 కోల్డ్ చైన్ టెక్నాలజీ మరియు ఉత్తమ అభ్యాసాలలో తాజా పురోగతిని ప్రదర్శించింది.

ఆహార వ్యర్థాల సమస్యను పరిష్కరించడం: ప్రపంచ వ్యాప్తంగా ఆహార వ్యర్థాలను తగ్గించడంలో కోల్డ్ చైన్ లాజిస్టిక్స్ యొక్క కీలక పాత్రను ఈ ఈవెంట్ హైలైట్ చేసింది, మొత్తం ఆహార ఉత్పత్తిలో 14% వ్యర్థము అవుతున్నట్లు అంచనా వేయబడింది. ముఖ్యంగా ఫార్మాస్యూటికల్ మరియు ఆహార పరిశ్రమలలో అసమర్థ కోల్డ్ చైన్‌లకారణంగా సంభవించే గణనీయమైన ఆర్థిక నష్టాలను






పాల్గొన్నవారుచర్చించారు.సస్టైనబిలిటీ ఫోకస్: సిసియుబి 2024 పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి మరియు ప్రపంచ సుస్థిరత లక్ష్యాలను చేరుకోవడానికి స్థిరమైన కోల్డ్ చైన్ సొల్యూషన్‌ల అవసరాన్ని నొక్కి చెప్పింది.ఆవిష్కరణ మరియు సహకారం కోసం ఒక వేదిక కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024 పరిశ్రమ ప్రముఖులు, సాంకేతిక ప్రదాతలు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చి, ఆవిష్కరణ మరియు సహకారానికి ఉత్ప్రేరకంగా పనిచేసింది. ఈ కార్యక్రమం లో ఈ దిగువ చర్చలుజరిగాయి:సస్టైనబుల్ ప్యాకేజింగ్: పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి పర్యావరణ అనుకూల పదార్థాలను మరియు వినూత్న ప్యాకేజింగ్ పరిష్కారాలను అన్వేషించడం.అధునాతన సాంకేతికతలు: మెరుగైన కోల్డ్ చైన్ సామర్థ్యం కోసం దశల మార్పు పదార్థాలు మరియు వాక్యూమ్-ఇన్సులేటెడ్ప్యాకేజింగ్వంటిఅత్యాధునికసాంకేతికతల ను హైలైట్ చేయడం.రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లు: స్థిరమైన కోల్డ్ చైన్ పద్ధతులకు మద్దతు ఇవ్వడానికి మరియు ఉత్పత్తి భద్రతను నిర్ధారించడానికి విధానాలు మరియు నిబంధనలను పరిశీలించడం.సిసియుబి 2024 చైర్మన్ సతీష్ లక్కరాజు కోల్డ్ చైన్ పరిశ్రమను అభివృద్ధి చేయడంలో ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కోల్డ్ చైన్ లాజిస్టిక్స్ అనేది ఫార్మాస్యూటికల్స్ మరియు ఫుడ్ వంటి రంగాలకు కీలకమైన %వి%300 బిలియన్ల గ్లోబల్ మార్కెట్. సిసియుబి 2024 మరింత స్థిరమైన మరియు పర్యావరణ అనుకూలమైన కోల్డ్ చైన్ భవిష్యత్తును నిర్మించడానికి అద్భుతమైన ఆవిష్కరణలు మరియు





ప్రోత్సాహక సహకారాన్ని ప్రదర్శించింది" అని అన్నారు. భారతదేశం యొక్క ఫార్మా రాజధాని హైదరాబాద్, సిసియుబి 2024 కోసం ఆదర్శవంతమైన వాతావరణంను అందించింది. లాజిస్టిక్స్ మరియు పెరుగుతున్న ఫార్మా పరిశ్రమపై బలమైన దృష్టితో, నగరం యొక్క మౌలిక సదుపాయాలు మరియు సహాయక విధానాలు ఈవెంట్ యొక్క లక్ష్యాలతో సంపూర్ణంగా సరిపోతాయి.స్థిరత్వం, ఆవిష్కరణ మరియు పర్యావరణ అనుకూలత పట్ల పరిశ్రమ యొక్క నిబద్ధతను కోల్డ్ చైన్ అన్‌బ్రోకెన్ 2024 ప్రదర్శించింది. ఈవెంట్ యొక్క ఫలితాలు నిస్సందేహంగా కోల్డ్ చైన్ మేనేజ్‌మెంట్ యొక్క భవిష్యత్తును రూపొందిస్తాయి, మరింత సమర్థవంతమైన, స్థిరమైన మరియు సురక్షితమైన ప్రపంచ సరఫరా చైన్ కు దోహదం చేస్తాయి.మనీష్ అగ్నిహొత్రి (సీఈఓ, డబ్ల్యుఎఫ్ఎస్ (బెంగళూరు) ప్రైవేట్ లిమిటెడ్), మిల్టన్ డి లా పాజ్ (వైస్ ప్రెసిడెంట్ - ఎయిర్‌లైన్ రిలేషన్స్, గ్లోబల్ స్ట్రాటజీ అండ్ డెవలప్‌మెంట్ డల్లాస్ ఫోర్ట్ వర్త్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్), కళ్యాణ్ వి శివలెంక (సిఎఫ్ఏ ) (మేనేజింగ్ డైరెక్టర్, (స్ప్రింగ్‌ఫోర్త్) క్యాపిటల్ అడ్వైజర్స్), మనోజ్ సింగ్ (చీఫ్ కార్గో ఆఫీసర్, అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ లిమిటెడ్)పిబాలసుబ్రమణియన్ (సీఈఓ, ఎయిర్ కార్గో కన్సల్టెన్సీ ఇంటర్నేషనల్ సర్వీసెస్), రాధారమణన్ పనికర్ (మేనేజింగ్ డైరెక్టర్, డేంజరస్ గూడ్స్ మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), కిరణ్ గుబ్బా (సీఈఓ, గుబ్బా కోల్డ్ నిల్వ), మను ఆర్ భల్లా (గ్లోబల్ హెడ్ కాంట్రాక్ట్ లాజిస్టిక్స్, సప్లై చైన్ ఫ్రైట్ సిస్టమ్స్ (గ్రూప్), డాక్టర్ ప్రమోద్ సంత్ (సప్లయ్ చైన్ వెటరన్ మరియు ఎక్సిమ్ ఎక్స్‌పర్ట్) మరియు శ్రీ అమృతేందు ముఖర్జీ (హెడ్ గ్లోబల్ లాజిస్టిక్స్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్), వంటి నిపుణులైన ప్యానెలిస్ట్‌లు సదస్సు లో పాల్గొన్నారు.

# అన్యాయంగా తొలగించారు

■ కన్నీరు మున్నీరైన బాధిత హిందీ పండిత్ ప్రేమ్ లాల్

**టేకులపల్లి సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలం ఏకలవ్య మోడల్ స్కూల్లో హిందీ టీచర్ గా పనిచేస్తున్న తనను అన్యాయంగా తొలగించారని బాధిత హిందీ టీచర్, సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన వాంకుడోత్ ప్రేమ్ లాల్ ఆవేదన వ్యక్తం చేసాడు. శుక్రవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, హిందీ పండిత్, బీఏ హిందీ, ఎంఏ హిందీ పూర్తి చేసిన తాను 2019 నుంచి 16 సెప్టెంబర్ 2013 వరకు దమ్మపేట లోని గిరిజన బాలుర రెసి డెన్సియల్ కాలేజీలో టీజీటీ హిందీ టీచర్ గా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేశానని తెలిపాడు.17 సెప్టెంబర్ 2023 లో టేకులపల్లి మండలం ఏకలవ్యలో టీజీటీ హిందీ టీచర్ గా జాయిన్ కావడం జరిగిందన్నారు. ఇక్కడ రెండు పోస్టులు కాగా అప్పటికే కల్పన అనే మేడం టీజీటీ హిందీ టీచర్ గా ఉన్నారని తెలిపాడు. ఇది ఇలా ఉండగా 2024-25 ఈ విద్యా సంవత్సరం జులై నెలలో రెగ్యులర్ టీజీటీ హిందీ టీచర్ ఒకరు రావడంతో ఉన్న ఇద్దరు ఔట్సోర్సింగ్ టీజీటీ హిందీ టీచర్లలో ఒకరిని తీసివేయాల్సిన పరిస్థితిలో తనతో పాటు మరో ఔట్సోర్సింగ్ టీచర్ ఐన కల్పన ఇద్దరికీ డెమోటెస్ట్ పెట్టారని, ఇద్దరి సర్టిఫికెట్స్ పరిశీలించారని, టీచింగ్ నైపుణ్యం, విద్యార్హతలు, డెమోటెస్ట్ లో ప్రతిభ అన్నింటినీ పరిశీలించి నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ నిబంధనల మేరకే తనను సెలెక్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నాడు.

# డోర్ టు డోర్ చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 20:( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024" కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని బహదూర్ పల్లి వార్డ్ నందు వైస్ చైర్మన్ తుడుము పద్మారావు, కమిషనర్ కే సత్యనారాయణ రావు డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇంటికి వచ్చే స్వచ్ఛ ఆటోకి ఇవ్వాలని ఇంటింటికి వెళ్లి అందరికీ చెప్పడం జరిగింది, గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి చెత్త కుప్పులను శుభ్రం చేయించినారు, చికెన్ షాపులు మటన్ షాపులు వద్ద ప్లాస్టిక్ కవర్లు వాడకుండా తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త సపరేట్ గా మున్సిపల్ పర్మిషన్ ఇచ్చిన ఏజెన్సీ వారికే ఇవ్వాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలుగారి సత్యనారాయణ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఈ సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ రామచందర్, అంజయ్య, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు














# ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ





**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి–** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, విద్యుత్ శాఖ సింగరేణి కు సంబంధించి 51, ఎస్సీ సంక్షేమంకు సంబంధించి 46, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 45, హెూం శాఖ కు సంబంధించి 28 ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# రుచికరమైన భోజనానికి చిరునామాగా శైనీస్ కిచెన్ నిలవాలి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 20 నవభూమి :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన శైనీస్ కిచెన్ ను కేటిఆర్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూఅద్వితీయ రుచులకు చిరునామాగా శైనీస్ కిచెన్ నిలవాలన్నారు. రుచికరమైన భోజనాన్ని అందిస్తూ చుట్టుపక్కల వినియోగదారుల మన్ననలను పొంది దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ , మాధవరం కృష్ణారావు , అనిల్ జాదవ్ , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ , కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ , మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు

## మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, సెప్టెంబర్ 20, నవభూమి ప్రతినిధి–** దసరా ముందు సింగరేణి లో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నాం.. సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం.. సింగరేణి కార్మికులకు దసరా బోనస్ లక్షా 90 వేలు .. కాంట్రాక్టు కార్మికుల కు మొదటి సారి దసరా బోనస్ 5 వేలు.

# స్వేచ్ఛ తెరపై మానవహారం, ప్రతిజ్ఞ

**కుత్బుల్లాపూర్–నవభూమి:** స్వచ్ఛతా హీ సేవ 2024లో భాగంగా తెలుగు విశ్వవిద్యాలయం నిజాంపేటలో మానవహారం, స్వచ్ఛతా ప్రతిజ్ఞ, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమిషనర్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, ఎస్జి సభ్యులు ఎన్ఎంసి పౌరులు పాల్గొన్నారు










## నాగేందర్ ప్రసాద్ సింగ్ చేతుల మీదుగా విద్యా ప్రతిభా పురస్కారం అందుకున్న కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20, 2024:** అంతర్జాతీయ విద్య మరియు నైపుణ్య శిఖరాగ్ర సదస్సు సందర్భంగా, భారతీయ శిక్షా బోర్డు చైర్మన్ శ్రీ నాగేందర్ ప్రసాద్ సింగ్ ఐఏఎస్ గారి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ కౌన్సిల్ జాతీయ సలహాదారు మరియు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్సుఖ్‌నగర్ బ్రాంచ్, హైదరాబాద్ చైర్మన్ శ్రీ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారికి లిలివిద్యా ప్రతిభా పురస్కారంలిలి అందజేయబడింది. ఈ కార్యక్రమంలో నిసా అధ్యక్షులు శ్రీ కులభూషణ్ శర్మ గారు, రాష్ట్ర టిఆర్ఎస్ఎమ్ఏ అధ్యక్షులు సాదుల మధుసూదన్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ గోపాల్ రెడ్డి గారి విద్యారంగంలో చేసిన విశేష కృషి, విద్యా విధానాలలో పునరావిష్కరణలు, పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారు. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ పురస్కారం తనకు ఎంతో గౌరవాన్నిచ్చిందని, తనకు మరియు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ కు ఇదొక పెద్ద గుర్తింపు అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, వారిని సమగ్రంగా అభివృద్ధి చేయడంలో తన కృషిని కొనసాగిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంలో అతిథులు శ్రీ గోపాల్ రెడ్డి గారిని అభినందిస్తూ, విద్యా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.








## చిన్నారులకు రెండు వేల వేమన పుస్తకాలు పంపిణీ

■ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమం





**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 20 :** మండలంలోని చిన్నారులకు రెండు వేల వేమన శతక పద్యపుస్తకాలను స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఉచిత పంపిణీ చేశారు. ఆషా స్వచ్ఛంద సేవాసంస్థ, గార్లపాటి పాపాచలం,బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్ లు సంయుక్తంగా ప్రచురించిన వేమన శతక పుస్తకాలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆవిష్కరించటం జరిగింది. వాటిని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యా సంస్థలకు శుక్రవారం ఉచిత పంపిణీ చేసినట్లు నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన రాజు,ఆషా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. వేమన శతకం లోని వంద పద్యాలను విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పాలని ఉపాధ్యాయులకు వారు సూచించారు. సరళ భాషలోని వేమన పద్యాలు నేర్చుకున్నందు వలన విద్యార్థులకు పఠన, లేఖన సామర్థ్యాలు పెరుగుతాయన్నారు.ధారణ శక్తి మెరుగవుతుందని వివరించారు.నవంబరు నెలలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయిలో పిల్లలకు పఠన లేఖన పోటీలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.వంద పద్యాలు నేర్చుకున్న వారితో నవంబరు నెలాఖరులో మండల స్థాయి వేమన పద్య గళార్చన కార్యక్రమం నిర్వహిచనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడల వలన మానసిక ఆరోగ్యంతో పాటు ఉద్యోగాలు లభిస్తాయి

■ ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎస్ఐ జగదీష్



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 20** క్రీడా పోటీలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం ఉద్యోగాలు కూడా లభిస్తాయని తిరుమలాయపాలెం ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఎస్సై కూచిపూడి జగదీష్ మండల విద్యాధికారి ఎం శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను వారు ముగ్గురు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తూ మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు వీటితోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పారు ప్రతి ఒక్క విద్యార్థి విద్యలో పోటీపడినట్లు క్రీడారంగంలో పోటీపడాలని సూచించారు ఈ క్రీడా పోటీల్లో సీనియర్ కబడ్డీ బాలురు ప్రథమ బహుమతి తిరుమలాయపాలెం టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి విద్యార్థులు కైవాసం చేసుకోగా ద్వితీయ బహుమతి ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు సీనియర్ బాలికల విభాగంలో జడ్పీహెచ్ఎస్ కాకరవాయి పాఠశాల విద్యార్థులు ప్రథమ శ్రేణిలో నిలవగా పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ద్వితీయ శ్రేణిలో నిలిచారు జూనియర్ బాలికల విభాగంలో కాకరవాయి జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు ప్రథమ బహుమతి గెలుపొందగా పిండిప్రోలు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ శ్రేణిలో నిలిచారు ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత పెసర శ్రీనివాసరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ మూర్తి ఉపాధ్యాయులు హనుమంతు శోభన ధన మూర్తి కృష్ణ కళా షబానా గంగా ప్రసాద్ రఘు బాబు శ్రీనివాసరావు హమీద్ తదితరులు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ నిర్వహణ, విద్యుత్ సరఫరాపై గెస్ట్ తరగతులు

■ సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో తరగతులు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 20 :** గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, వినియోగదారులకు పంపిణీ అంశంపై గెస్ట్ లెక్చరర్ తరగతులు శుక్రవారం ఈ ఈ ఈ బి టెక్ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులకు కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. గంగారం 132/33కేవీ సబ్‌స్టేషన్ నుంచి ట్రాన్స్కో ఏఈ వై.విజయ్ చరణ్ సబ్‌స్టేషన్ పనిచేసే విధానాన్ని వివరించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలు, డిస్ట్రిబ్యూషన్, మెయింటెనెన్స్ మొదలగు అంశాలను వివరించారు. పవర్ ప్లాంట్స్ లో విద్యుత్తు ఉత్పత్తి అవుతుందన్నారు. సబ్ స్టేషన్ ను ట్రాన్స్మిషన్ లేదా డిస్ట్రిబ్యూషన్ కోసం వోల్టేజ్ ఎక్కువ, తక్కువవులుగా మార్చుకునేందుకు వినియోగిస్తారన్నారు. విద్యుత్ ఉత్పత్తి గ్రిడ్లోని సరఫరా సామర్థ్యాన్ని వివిధ వోల్టేజీల వద్ద సురక్షితంగా ఉండేలా సబ్‌స్టేషన్లు చేస్తాయన్నారు. ప్రమాద రహితంగా విద్యుత్తును వినియోగదారునికి చేరవేయడానికి వీలు కల్పిస్తాయన్నారు. ఉత్పత్తి వ్యవస్థ ద్వారా విద్యుత్తును సమర్థవంతంగా పంపిణీ చేయడంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వోల్టేజ్లను ఒకస్థాయి నుండి మరొక స్థాయికి మార్చడానికి వీలు కలిగి ఉంటాయన్నారు. ఆల్టర్నేటింగ్ కరెంట్ ను డైరెక్ట్ కరెంట్ గా , డైరెక్ట్ కరెంట్ ను ఆల్టర్నేటింగ్ కరెంట్ గా మార్చడానికి కూడా ఉపయోగించబడుతుందన్నారు.విద్యుత్తును వివిధ వోల్టేజీలుగా మార్చడం సబ్‌స్టేషన్ల ప్రధాన పాత్రలలో ఒకటన్నారు. అవసరాన్ని బట్టి విద్యుత్తు డిస్ట్రిబ్యూషన్ చేయబడుతుందన్నారు. ఇళ్లు,వ్యాపార, భవనాల్లోకి పంపిణీ చేయబడుతుందన్నారు. సబ్‌స్టేషన్ విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ పంపిణీ మధ్య జంక్షన్ పాయింట్ గా పనిచేస్తుందన్నారు. విద్యుత్ ఉత్పాదక ప్లాంట్లు, విద్యుత్ పంపిణీ వంటి వివిధ వనరుల నుండి విద్యుత్ ను సేకరిస్తుందన్నారు. దానిని విస్తృత ప్రాంతంలోని తుది వినియోగదారులకు పంపిణీ చేస్తుందన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఒక భాగం అన్నారు. అవసరాన్ని బట్టి సబ్‌స్టేషన్ లు వోల్టేజీని ఎక్కువ నుండి తక్కువకు మారుస్తాయన్నారు. అనేక ఇతర ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయన్నారు. ఉత్పత్తి కేంద్రాల నుంచి విద్యుత్తును సంగ్రహించి వినియోగదారులకు అవసరమైన వివిధ ఓల్టేజీల్లో సరఫరా చేయటంలో సబ్ స్టేషన్ల కు కీలకపాత్ర ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ విద్యార్థులు విద్యుత్తు రంగానికి వెన్నుముక అన్నారు. తరగతి గదిలో చెప్పిన పాఠాలు ప్రాక్టికల్ గా తెలుసుకుంటే మంచిదన్నారు. విద్యార్థులకు సబ్జెక్టులపై మంచి అవగాహన వస్తుందన్నారు. చదువుకోవడంతో పాటు నేర్చుకోవడంపై మరింత ఆసక్తిని కళాశాల కలిగిస్తుంది అన్నారు. సాంకేతిక రంగాల్లో అనుభవజ్ఞుల బోధన అందుబాటులోకి రావడం మంచి పరిణామన్నారు. ట్రిపుల్ ఈ విభాగాధిపతి కె.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు మంచి విషయాలను తెలుసుకున్నారన్నారు.